# కన్నులపండుగగా సాగిన ఆత్మారాముని రథోత్సవం



**సంగం జూన్ 5 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మారాముని ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఆత్మారామస్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఈ రథోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విశ్వక్‌సేనపూజ, పుణ్యాహవచనం, వాస్తు హోమం, బలిహరణం తదితర పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు, ఉభయకర్తలు స్వామి వారిని రథాదరుడ్ను చేశారు. ఉదయం స్వామి వారి రథం ఆలయం వద్ద నుండి బయలు దేరింది. మొదట పడమటివీధికి వెళ్లి తరువాత తూర్పు వీధికి వచ్చింది. రథోత్సవ సమయంలో భక్తులు టెంకాయలు కొట్టి, రథం కింద గుమ్మడికాయలు వుంచి, మొక్కులు తీర్చుకున్నారు. యువకులు రంగులు చల్లుకుంటు జై శ్రీరామ్ అంటు రథాన్ని లాగారు. మధ్యహ్నం వరకు స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. అలయ అర్చకులు వేదిగిరి సత్యనారాయణా చార్యులు, రాజ్‌కుమార్ స్వామి, భరత్‌కుమార్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రథోత్సవ ఉభయ కర్త లుగా దివంగత పులగం వెంకటశేషారెడ్డి జ్ఞాపకార్ధం మల్లారెడ్డి, దివంగత పులగం దయాకర్‌రెడ్డి జ్ఞాపకార్ధం పులగం వెంకట్రామిరెడ్డి, పులగం కృష్ణారెడ్డి, పులగం అరవింద్‌రెడ్డి, మనిమాల మధుసూదన్‌రెడ్డి కుమారులు శ్రీదర్‌రెడ్డి, గోపిరెడ్డి, వ్యవహారించారు. కార్యక్రమానికి పులగం మస్తాన్‌రెడ్డి సహకారం అందించారు. మండల వైసిపి కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాలను బండాహరికిషోర్‌రెడ్డి, పొన్నలూరు శివకుమార్‌రెడ్డి, బుజ్జిరెడ్డి పర్యవేక్షించారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

# వైభవంగా చంద్రప్రభవాహనం



**సంగం జూన్ 5 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డి పాళెం గ్రామంలోని ఆత్మారామసా ్వమి సన్నిధిలో జరుగుతున్న బ్రహో ్మత్స వాలలో భాగంగా చంద్రప్రభవాహనం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారు చంద్రప్రభవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు గుండ్రా రఘురామిరెడ్డి, పెనుబల్లి శివ ప్రసాద్‌రెడ్డి వ్యవహారించారు.

# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్5, ప్రభాతవార్త** ప్రతి జీవికి ప్రధాన ఆధారమైన ప్రకృతిని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పర్యావరణ పరిరక్షణ చర్యలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్, కమిషన్ వికాస్‌మర్మత్‌లు ఆకాంక్షించారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణహిత జీవనశైలి లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్‌పై అవగాహన ర్యాలీని సోమవారం నిర్వహించారు. స్ధానిక విఆర్ కళాశాల కూడలి నుంచి ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా స్ధానిక కస్తూర్బా కళాక్షేత్రంలో ర్యాలీలో పాల్గొన్న వారితో కలెక్టర్ పర్యావరణరహిత ప్రతిజ్ఞను చేయించా రు. సమస్త జీవన మనుగడకు అవసరమైన పర్యావరణాన్ని పరిరక్షించుకుని, రాబోయే తరాలకు ఆరోగ్యమైన భవిషత్తును అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగంపై నియంత్రణ, జౌలిసంచుల వాడకం, విద్యుత్ ఆదా, సోలార్ వస్తువుల వినియోగం, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, కాలుష్య ఉద్గారాల నియంత్రణ, తక్కువ దూరాలకు సైక్లింగ్, సాధ్యమయినంతవరకు ప్రజారవాణా వాడటం, ఎలివేటర్ బదులుగా మెట్లను వాడటం వంటి చర్యలతో మార్పుకోసం ప్రయత్నించాలని కమిషనర్ కోరారు. పర్యావరణపరిరక్షణా ర్యాలీలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజశేఖర్, ఫారెస్ట్ అధికారి చంద్రశేఖర్, నెల్లూరునగరపాలక సంస్ధ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది స్వచ్ఛంధ సేవా సంస్ధల నిర్వహకులు, స్వయం సహాయక సంఘాలసభ్యులు, అటవీశాఖ సిబ్బంది, కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరగా చేపట్టండి



**మర్రిపాడు, జూన్5ప్రభాతవార్త:** సోమశిల జలాశయానికి వరద వచ్చే సమయంలో వృథా అయ్యే సజలాలతో ఉత్తరకాలువ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులను నింపితే సుమారు 5566 వేల ఎకరాలకు సాగునీరు అందించే దుకు వీలు కలులుగుతుందని ఆదిశగా అధికారులు చేపట్టాలని ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో సోమశిల ప్రాజెక్ట్ ఎపిఎస్ఐడిసి అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహజంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమశిల జలాశయం నుండి రాళ్ళపాడు రిజర్వాయర్ వరకు సుమారు 73.20కిలోమీటర్ల మేర నియోజకవర్గంలో ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, ఏఎస్‌పేట మండలాల్లో 20వేల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందిస్తుందన్నారు. ఇటీవల ప్రభుత్వం ఉత్తర కాలువ ఆధునీకరణ పనులు చేపట్టడంతో జలాశయానికి వరదలు వచ్చే సమయంలో 772 క్యూసెక్కుల నీటిని విడుదల నుంచి 1540క్యూసెక్కులకు నీటి విడుదల పెరిగిందన్నారు. ఇందులో లిఫ్ట్ స్టీంలకు 500, చెకువులను నింపుకునేందుకు 590, రాళ్ళపాడు రిజర్వాయర్‌కు 450క్యూసెక్కులు వంతున నీటిని వినియోగించుకోవచ్చన్నారు. అనంతసాగరం మండలంలో బొమ్మవరం, ఆత్మకూరు మండలం రామస్వామిపల్లి, ఆరవీడు, పమిడిపాడు, మర్రిపాడు మండలం ఖాన్‌సాహెబ్‌పేట, రామానాయుడుపల్లి, వెన్నవాడ, నందవరం, ఏఎస్‌పేట మండలం దూబగుంట, వింజమూరు, తెల్లపాడు , కొండాపురం మండలం తూర్పు ఎర్రపల్లి వద్ద ఉత్తరకాలువపై లిఫ్ట్ స్కీం ద్వారా 404 క్యూసెక్కుల నీటిని ఏర్పాటు చేస్తే 5566ఎకరాల ఆకట్టు సాగులోకి వస్తుందన్నారు. అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవాలన్నారు. దశాబ్దాలుగా సోమశిల జలాశయానికి వరదలు వచ్చిన సమయంలో సాగునీటిని సముద్రంపాలు చేయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న క్రమంలో ఇలా లిఫ్ట్ స్కీంలు ఏర్పాటు చేసి కొంతవరకైనా ఆ నీటిని వృథా చేయకుండా ఆయకట్టు కింద సాగునీటిని వినియోగంలోకి తెచ్చేలా పనిచేఅధికారులను కోరారు. ఈకార్యక్రమంలో సోమశిల ప్రాజెక్ట్ ఇఇ వెంకటరమరణారెడ్డి, ఎపిఎస్ఐడిసి డిఇఇ హాజరత్తయ్య, సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు , నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి

**నెల్లూరు కార్పొరేషన్, జూన్5, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నిబద్ధతతో పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావృత్తం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్ధ కమిషనర్ వికాస్‌మర్మత్ సూచించారు. కార్యాలయంలోని ఎపిజె అబ్దుల్‌కలాం సమవేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్‌కాల్స్ నునేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన 12 ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారంఅందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన 45అర్జీలను నేరుగా కమిషనర్ స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్ధిష్ట గడువులోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యలను పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని తెలిపారు. జగనన్నకు చెబుదాం 1902, స్పందన, ఏపి సేవా పోర్టలను నగరపాలక సంస్ధ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతిరోజూ పరిశీలించాలని, ఫిర్యాదులు పెండింగ్ లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. సచివాలయ స్ధాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను సంబంధిత కార్యదర్శులు మాత్రమే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. స్పందనవేదికలో అందించే ఫిర్యాదులు సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులు తమ పనితీరును మెరుగుపరిచేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. విభాగాల ఉన్నతాధికారులు వారంలో 4సచివాలయాలకు తప్పనిసరిగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించాలని, నోటీస్ బోర్డుల ద్వారా సమాచారం ప్రజలకు అందేలా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు.



# పర్యావరణ పరిరక్షణ బాధ్యతే కాదు.. కర్తవ్యం కూడా



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ ప్రాంతంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి సూచనలతో గీతాంజలి కళాశాల విద్యార్థులు మహిళా పోలీసులు సంయుక్తంగా బీచ్‌లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యత కాకుండా కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ భావించాలన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కకూ చేయి చేయి కలిసినప్పుడే పరిసరాలు పరిశుభ్రం అవడమే కాకుండా పర్యావరణం పరిరక్షించబడుతుందన్నారు. ప్లాస్టిక్, గాజు , కాగితం , రబ్బర్, ఫ్యాబ్రిక్ వయర్థాలు సాగర తీరంలో వదలకుండా పచ్చదనం పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కకూ నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా జలచరాలను కాపాడుకోవచ్చన్నారు. చెత్తా చెదారాలు తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కకూ ఒక అలవాటుగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమద్రతీర ప్రాంతాల్లో వచ్చే టూరిస్టులు తీరం వెంబడి చెత్తా చెదారాలు వేయకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా సంబంధిత అధికారులు, ప్రజలు బాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా బీచ్ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎస్పీ చేపట్టి స్వయంగా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. మైపాడు బీచ్ నుంచి పల్లిపాలెం, కోడూరు బీచ్ వరకు 13 కిలోమీటర్లు పైగా 300 మంది పోలీసులు, 150 మంది మహిళా పోలీసులు 500 మందికి పైగా గీతాంజలి కళాశాల విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హిమవతి, ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్, రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# రైతుల సమస్యలపై మంత్రి సానుకూల స్పందన



**కలువాయి జూన్ 5 ప్రభాతవార్త** కలువాయి మండలంలోని రైతుల సమస్యలపై అదే విధంగా పలు రెవిన్యూ సమస్యలపైకలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో సోమవారం రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు రాజుపాళెం పరమానంద ఆశ్రమం నందు జరుగుతున్న వార్షికోత్సవ మహోత్సవాలలో పాల్గోన్న మంత్రి తిరుగు ప్రయాణంలోకలువాయిలోని వైసిపి పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు మండలంలోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని పోగా సానుకూలంగా స్పందించి పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, వైస్‌ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, పార్టీ కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, సొసైటీ అద్యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి, ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

# అతిసార వ్యాధిపై అవగాహన పెంచాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్5, ప్రభాతవార్త** పిల్లలకు అతిసార వ్యాధి సోకినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, చికిత్సలు ప్రజలలో అవగాహన పెంపొందించాలని జిల్లా వైద్యాధికారులకు పలు సూచనలు, సలహాలుచేసి పిల్లలకు అతిసార వ్యాధి సోకకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. పిల్లలకు అతిసార వ్యాధి చిక్సితపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన గోడపత్రికను స్ధానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ హరినారాయణన్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుండి 19వ తేదీ వరకు అతిసార నివారణ పక్షంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కనుక వైద్యారోగ్య శాఖ సంబంధించిన డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అతిసార వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చికిత్సపై ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. డిఎంహెచ్ఓ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ 5సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని, ప్రతి పీహెచ్‌సి వైయస్సార్ విలేజ్ హెల్త్‌క్లీనిక్, అంగన్వాడీ సెంటర్లో తప్పనిసరిగా ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. డయేరియా వచ్చిన పిల్లలకు 14రోజులపాటు జింక్ తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్, డిఆర్వో వెంకట రమణమ్మ, డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకట ప్రసాద్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాయక్, వైయస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల డైరెక్షన్‌లో ఆనంపై దాడి

### పెయిడ్ బ్యాచ్‌లతో దాడులు

### కొత్త సంస్కృతికి వైసీపీ నేతల శ్రీకారం

### నిందితులను అరెస్టు చెయ్యకపోతే

### శాంతి భద్రతల సమస్య



**నెల్లూరు జూన్ 5, ప్రభాతవార్త-వైద్యం** జగన్ కనుసన్నల్లో సజ్జల.రామకృష్ణారెడ్డి డైరెక్షన్‌లో ప్రశ్నించే వారిపై దాడులు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం.వెంకటంమణారెడ్డిపై వైసీపీ రౌడీ మూకలు దాడి చేశారని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి దేవినేని.ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ ఆనంపై జరిగిన దాడికి నైతిక భాద్యత జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. వెంటకరమణారెడ్డిపై దాడి జరిగి 24గంటలు గడిచినా ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ కాపీ రాకపోవడం పోలీసులు సిగ్గుపడాలన్నారు. ఆనం.వెంకటరమణారెడ్డి వైసీపీ వైఫల్యాలను ప్రజలకు అతి చేరువగా తీసుకుపో తున్నాడనే ఈ దాడి జరిగిందన్నారు. ప్రశాంతతకు మారుపేరైన ఈ నెల్లూరు జిల్లాలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం బాధాకరదమన్నారు. 80 ఏళ్ళ చరిత్ర కలిగిన ఆనం కుటుంబం, నల్లపరెడ్డి కుటుంబాలు ఏనాడు ఇలాంటి దాడులకు పాల్పడినట్లు దాఖలాలు లేవన్నారు. ఈదాడులు వెనుక తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్ ఆలోచనలు ఎలా ఉన్నాయో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. 2022లో కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిపై ఇంటికి దాడి, 2023లో నేడు వెంకటరమణారెడ్డిపై దాడి చేశారన్నారు. జగన్ ఆజ్ఞ లేనిదే సజ్జల లాంటి దాడులకు పాల్పడతారాని ఆయన ప్రశ్నించారు. రాజకీయ కుటుంబ నేపథ్యం కలిగిన వ్యక్తి, ప్రతిపక్ష అధికార ప్రతినిధి, ప్రజలకు సమాచారం అందించే వ్యక్తిపై దాడి చేస్తే, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలు ఏమౌతాయని ఉమా ప్రశ్నించాడు. అన్యాయంగా తనపై పలు కేసులను నమోదు చేయించి జైల్లో పెట్టించాడని, ఎస్సీ, ఎస్టీ కేసులను సైతం దుర్వినియోగం చేసిన ఘనుడు జగన్ అని ధ్వజమెత్తారు. టీడీపీ నేతలపై ఎంతమంది పైనానా కేసులు పెట్టి, దాడులు చేయించినా ఇంకా జగన్‌కి కక్ష చల్లార లేదన్నారు. జగన్ పైశాచిక ఆనందానికి హద్దు పద్దు లేకుండాపోతోందన్నారు. ఆయన పిచ్చి పరాకాష్టకు చేరిందని మండిపడ్డారు. ప్రశ్నించే వారిని భౌతికంగా చంపేస్తే సరిపోతుందాన్నారు. సామాన్యులను హత్యలు చేయించేందుకేనా నువ్వు ఎక్కడ పడితే అక్కడ ముద్దులు పెట్టావని ఆయన ఎద్దేవా చేశారు. జగన్ సొంత కడపజిల్లాలో యువగళం పాదయాత్రలో లోకేష్ మీద కోడిగుడ్లు, పాలప్యాకెట్లతో దాడులు చేయించడంలో ఏమిటి ఈ పైశాచికా నందం ప్రధాన ప్రతిపక్ష నాయకుడికి రక్షణ కల్పించలేని చేతకాని దద్దమ్మవి ఇక నువ్వు రాష్ట్రాన్ని ఏమి పాలిస్తావన్నారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పోలీసు యంత్రాంగం పూర్తిగా అచేతనావస్థకి చేరుకుందన్నారు. డీసీపీ, ఎస్పీలు ఏమి సమాధానం చెపుతారన్నారు. నగరం, జిల్లాలో ప్రతిపక్ష నాయకులపై దాడులు జరుగుతున్నా లా అండ్‌ఆర్డర్‌ని గాడిలో పెట్టాల్సిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. జరుగుతున్న దాడులకు జిల్లా మంత్రిగా నువ్వు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం నీకు లేదా కాకాణి.గోవర్ధన్‌రెడ్డి అని అన్నారు. కనీసం దాడి చేసిన విషయం తెలిసిన తరువాత కాకాణి కాని, వైసీపీ ఎమ్మెల్యేలు దాడిని ఖండించకపోవడం సిగ్గుచేటన్నారు. జగన్, సజ్జలలు ఏమి చెపితే అది చేసేస్తావా కాకాణి అని నిలదీశాడు. మీరు అధికారం కోల్పోతే మీరు ప్రెస్‌మీట్లు పెట్టారాన్నారు. ఇలాగే కొనసాగితే ఇది మరో బిహార్‌గా తయారు అవుతుందన్నారు. ఫ్యాక్షన్ ఆలోచనలు ఉన్న జగన్ శాంతి భద్రతలను దిగజార్చుతున్నాడని ఆరోపించాడు. టీడీపీ ప్రధాన కార్యాలయం మీదే కాకుండా పలు జిల్లాలో కూడా సజ్జల చెపితేనే విజయవాడ, గుంటూరుల నుండి గూండాలు వైసీపీ వచ్చి దాడులు చేశారని ఆరోపించాడు. చంద్రబాబునాయుడు ఇంటిపై దాడికి వాడికి మంత్రి పదవి ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ బాధ్యత తీసుకుని ఆనంపై దాడి చేసేందుకు సుపారి ఇచ్చిన వారిని, దాడి చేసిన యువకులను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా వెంటనే అరెస్టులు చేసి పోలీసులు న్యాయపక్షాన నిలిచారనే, ఆలోచనను ప్రజల్లో కలిగించాలని పోలీసులకు ఆయన హితవు పలికారు.

### దాడులు చేయడం కాదు జగన్ దమ్ముంటేరా యు అండ్ మి

**ఎనీ ప్లేస్ ఎనీ వేర్..వెంకటరమణారెడ్డి**

ఆనం.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ జగన్ దమ్ముంటేరా యు అండ్ మి ఎనీటైం ఎనీప్లేస్ రా చూసుకుందాం మగాళ్ళ మగాళ్ళుగా కొట్టుకోవాలని సవాల్ విసిరావు. పిల్లలను పంపి నాపై దాడి చేయడం సరికాదని మీకు దమ్ముంటే మీరు నేరుగా రండి కొట్టుకుందామన్నారు. మీలాగా మేము రేపు అధికారంలోకి వస్తే మీలాగా మేము కూడా ఇలా చేసే నాయకత్వం కాదన్నారు. డీజీపీ, ఎస్పీలని కోటంరెడ్డిపై దాడి జరిగినప్పుడే విచారణ చేసి దాడి చేసిన నిందితులను శిక్షించి ఉంటే ఇంతవరకు వచ్చేదాని ప్రశ్నించాడు. తనపై దాడి చేసిన వారిని, దాడికి పురికొల్పి వారి వెనుకుండి సుపారీ ఇచ్చిన వారిని తక్షణమే అరెస్టు చెయ్యకపోతే నగరంలోని శాంతిభద్రతలను తాము మెయింటైన్ చేసుకోగలమని ఆయన అన్నారు. నగరంలోని సుపారీ ఇచ్చి హత్యలు చేయించేందుకు కొత్త సంస్కృతిని వైసీపీ నేతలు తీసుకొచ్చారని తీవ్రంగా విమర్శించారు. నెల్లూరు జిల్లా ఆనం కుటుంబం, నల్లపరెడ్డి, నేదురుమల్లి కుటుంబాలు ఉన్నా ఏనాడూ రూ.5లక్షలు, రూ.10లక్షలు ఇచ్చి ఇలాంటి భౌతికదాడులకు పాల్పడినట్లు చరిత్రలో లేదన్నారు. మేము ఇలాంటి దాడులకు పాల్పడాలంటే మాకు అరగంటలో స్కెచ్ వేసి లేపేయగలమని తమ పద్ధతి కాదన్నారు. నెల్లూరు దాడులకు పాల్పడేందుకు పెయిడ్‌బ్యాచ్‌లు, గంజాయి, సుపారీ బ్యాచ్‌లు పెరిగిపోయాయని వాటిని ఎస్పీ మీరు నియంత్రిస్తారా లేక మమ్మల్ని ఫీల్డ్‌లో దిగమంటారని సూటిగా ప్రశ్నించారు. ఎస్పీ మావల్ల కాదు అంటే మాకు చేతకాదు అని చెపితే టీడీపీ కార్యకర్తలు అందరిమీ కలిసి మేము ఈ నగరంలో ఏవిధంగా లా అండ్ ఆర్డర్ మెయిన్‌టైన్ చేయాలో మాకు తెలుసని వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. 48గంటలు పోలీసులకు సమయం ఇస్తున్నామని ఎవరెవరు దాడికి చేశారో సీసీటీవీ ఫుటేజ్ ఉందని, ఎవరు సుపారీ ఇచ్చారో ఇప్పటికే పోలీసులకు వివరించడం జరిగిందని, దీనిపై న్యాయ విచారణ చేసి అరెస్టులు చెయ్యకపోతే, నెల్లూరు మరో బిహార్‌లాగా మారుతుందన్నారు. దేనికైనా ఒక లిమిట్ ఉంటుందని దానిని మితిమీరిపోయి వైసీపీ నేతలు ప్రవర్తిస్తున్నారని, ఎన్నికల తరువాత మీరు బయట తిరగరాని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మాజీఎమ్మెల్యే పాశం.సునీల్‌కుమార్, వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి, సోమిరెడ్డి.రాజ గోపాల్‌రెడ్డి చంచలబాబుయాదవ్, కోటంరెడ్డి. శ్రీనివా సులురెడ్డి, సాబిర్‌ఖాన్, మామిడాల.మధు, కప్పిర. శ్రీనివాసులురెడ్డి, కప్పిర.రేవతి, తాళ్ళ పాక. అనూరాధ, సికిందర్‌రెడ్డి, చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, బొమ్మి. సురేంద్ర, పొత్తూరి.శైలజ, కోటంరెడ్డి.గిరిధర్‌రెడ్డి, కిలారి.వెంకటస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పరామనంద ఆశ్రమం నందు గోశాల ప్రారంభం



కలువాయి జూన్ 5 ప్రభాతవార్త మండలంలోని రాజుపాలెం పరమానంద ఆశ్రమం నందు శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి చేతులు మీదుగా గోశాలను సోమవారం ప్రారంభించారు. కలువాయికి చెందిన అమర్తలూరు వెంకటేశ్వర్లు, శైలజా, దంపతుల ఆద్వర్యంలో నేర్మించిన గోశాల ఆశ్రమంలోని గోవులకు రక్షణగా ఉండేందుకు గోశాల నిరించినందుకు స్వామి వారు ఆశీసులు అందించారు. అదే విధంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం నందు స్వామి వారు పూజాకార్యక్రమాలు నిర్వ హించారు. ఆశ్రమ వార్షికోత్సవ మహోత్సవం సందర ్భంగా ఈకార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. రెండు రోజుల నుండి స్వామి వారి ఆద్వర ్యంలో జరుగుతున్న కార్యక్రమాలకు భక్తులు పెద్దఎత్తున ఆశ్రమానికి చేరుకొని స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందారు ఈకార్యక్రమంలో అదే విధంగా రాష్ట్ర వ్యవసాయశాకా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిదిగా పాల్గోని పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం దంపతులు, ఎన్‌డిసిసిబి మాజీ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## ఎంపిడిఒ కార్యాలయం వద్ద బిజెపి ధర్నా



**బుచ్చి జూన్ 5 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద జగనన్న చెబుదాం కార్యక్రమం జరుగుతున్న సమయంలో బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో నగర అద వ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ నేతృత్వంలో నిర్వహించారు. ఈకార వ్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో పెద్దఎత్తున అనర్హులకు ఇండ్ల స్థలాలు ఇండ్లు ఇచ్చారని వారు ఆరోపించారు. అసలైన అర్హులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని వారు తహసిల్దారు వి.సుదీర్‌కుమార్‌కి తెలిపారు. జగనన్న లేవుట్‌లో ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని వారు ఆరోపించారు. అనుర్హులు దర్జాగా ఇళ్లు కట్టుకుంటుంటే అర్హులలైన పేద వారు కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని వారు ఆరోపించారు. ఇదేనే జగనన్న పారదర్శకమైన పాలన అంటే అని ఆయన విమర్శించారు. అధికార పార్టీ నాయకులు వారి కనుసన్నలలో ఉన్న వారికి పెద్దఎత్తున ఇండ్ల స్థలాలు ఇచ్చారని వారు ఆరోపించారు. అధికారులు పూర్తి స్దాయిలో విచారించి అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గంగపట్నం శ్రీనివాసులుతేజ, చేనేత సెల్ నాయకులు గోటిముక్కల శ్రీనివాసులు, దోనిపర్తి వెంకటరమణ, లబ్దిదారులు పాల్గోన్నారు.

## విస్తృతంగా సప్తగిరి ట్రస్టు సేవా కార్యక్రమాలు



**సీతారామపురం జూన్ 5 ప్రభాతవార్త:** సీతారామపురం మండలకేంద్రంలో తల్లిదండ్రిలేని పిల్లల కొరకు మరియు నిరుపేద పిల్లలకోసం సప్తగిరి యువసేన ట్రస్టు ఆధ్వర్యంలో అమ్మనాన్న ఆశ్రమం సోమవారం ప్రారంభించినట్లు సప్తగిరి యువసేన ట్రస్టు ఛైర్మన్ కరుణకుమారి తెలిపారు. అమ్మనాన్న ఆశ్రమం ప్రారంభం సందర్భంగా అప్పన అరుణకుమారి మాట్లాడుతు సప్తగిరి యువసేన ట్రస్టు ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాల నుండి రక్తదాన శిబిరాలు ఉచిత వైద్యశిబిరాలు వృద్దులకు, వితంతువులకు పేదలకు దుప్పట్లు పంపిణి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అన్నదానం చేయడం పాఠశాల విద్యార్దులకు పుస్తకాలు, బ్యాగులు, దుస్తులు పంపిణి, స్వచ్ఛభారత్ కార వ్యక్రమాలు, కరోనా కష్టకాలంలో వృద్దులకు పేదలకు, వితంతువులకు నిత్యావసర సరుకుల పంపిణి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు మండలకేంద్రమైన సీతారామపురంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రస్తుతం సప్తగిరి యువసేన ట్రస్టు కార వ్యక్రమాలను విస్తృత పరిచి పేద బడుగు వర్గాల విద్యార్దులకు విద్యను అందించడం తద్వారా ఉపాధి మార్గాలు చూపించడం కొరకు అమ్మనాన్న ఆశ్రమం ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లీలా కృష్ణా, మాలకొండయ్య, కాశి, వెంకటయ్య తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వాలు మారినా తలరాతలు మారలేదు !



**కావలి, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రభుత్వాలు మారుతున్నా తమ తలరాతలు మారడం లేదని గమళ్ళపాళెం గ్రామస్తులు గగ్గోలు పెట్టారు. మా గ్రామానికి రోడ్డు వేయాలంటూ గ్రామస్తులు పసిబిడ్డలతో సహ మండుటెండలో సోమవారం 14 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. కావలి ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వద్దే శ్రీనాథ్‌రెడ్డి, కేతిరెడ్డి విష్ణుతేజ, బత్తిన మనోహర్, గమళ్ళపాళెం గ్రామవార్డు మెంబరు జంపాని శ్రీనివాసులు, మాతిన కొండలరావు, వెంకట్రావు, అన్న మనోహర్, వేణు, ముడి కిషోర్‌రెడ్డి, బాలకోటయ్యయాదవ్, కుట్టుబోయిన ప్రవీణ్‌కుమార్ యాదవ్, శనివరపు ప్రవీణ్‌కుమార్, వంటేరు రాకేష్, లక్ష్మణ్, మహిళలు పాల్గొని మాట్లాడారు. జలదంకి పంచాయతీ పరిధిలో వున్న గమళ్ళపాళెం గ్రామంలో సరైన సదుపాయాలు, రోడ్డు వసతి లేక తల్లిడిల్లిపోతున్నామన్నారు. గ్రామంలోని వంద మందికిపైగా మండుటెండను సైతం లెక్కచేయకుండా రోడ్డు వసతి కల్పించాలంటూ పసిబిడ్డలతో మహిళలు పాదయాత్ర చేపట్టి ధర్నా చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. గమళ్ళపాళెం గ్రామం నుంచి కావలి ఆర్డీవో కార్యాలయం వరకు 14 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణం ఎప్పుడు చేపట్టి పూర్తి చేస్తారో అధికారులు సమాధానం చెప్పాలని రోడ్డుపై బైఠాయించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వస్తున్న నాయకులు ఇదిగో, అదిగో రోడ్డు పూర్తి చేస్తామంటూ మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని వెళ్తున్నారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మా గ్రామ రోడ్డు సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇక గ్రామం మొత్తం తరలిరావాల్సి వచ్చిందన్నారు. టెండరు ప్రక్రియ పూర్తి చేసి మూడేళ్లు గడిచినా సిమెంటు రోడ్డు పనులు మొదలు పెట్టలేదన్నారు. వర్షం వస్తే ఇబ్బందులు వర్ణణాతీతమన్నారు. ఎవరి కాళ్లు పట్టుకుంటే రోడ్డు వస్తుందో చెబితే వారి కాళ్లు పట్టుకుంటామని ప్రాధేయపడ్డారు. కావలి ఆర్డీవో స్వయంగా అధికార బృందాలతో ఈ గ్రామాన్ని సందర్శించి వసతులు కల్పించాలని మహిళలు గగ్గోలు పెట్టారు. రోడ్డు సమస్య ఇలావుంటే తాగునీరు, విద్యుత్ సమస్య గ్రామాన్ని పట్టిపీడుస్తున్నాయన్నారు. రెండు నెలలుగా వాటర్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా లేదన్నారు. వర్షానికి, గాలులకు విద్యుత్ వైర్లు తెగి ప్రాణాల మీదకు తెస్తున్నాయన్నారు. ఒక్కొక్కసారి గ్రామంలో మూడు రోజులైనా గ్రామంలో కరెంటు వుండదన్నారు. ఉన్న స్మశాన వాటికను కబ్జా చేశారన్నారు. ఎవరైనా చనిపోతే పూడ్చేందుకు స్థలం లేదన్నారు. ఎలా బతకాలి అంటూ వాపోయారు. జలదంకి మండల అధికారుల చుట్టు చెప్పులరిగేలా తిరిగినా స్పందించడం లేదన్నారు. దీంతో పాదయాత్ర చేపట్టి ఆర్డీవోకు తమ మొర ఆలకించమని వేడుకుంటున్నామన్నారు. రోడ్డు వేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. గమళ్ళపాళెం గ్రామస్తులకు కేతిరెడ్డి విష్ణుతేజ, బత్తిన మనోహర్‌లు మజ్జిగ పంపిణీ చేసి మద్దతు ఇచ్చారు. పసిబిడ్డలతో ఎండలో వచ్చిన మహిళలను చూసి ఆర్డీవో శీనానాయక్ స్పందించారు. అధికారులతో గ్రామానికి వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు పాటుపడతానని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళనను విరమించారు. పోలీస్ బందోబస్తు చర్యలు చేపట్టారు.

## స్పందన కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి



**కొండాపురం, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలాధ్యక్షురాలు బొద్దు అనురాధ తెలిపారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం అనే స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు పంచాయతీల నుండి అర్జీదారులు వచ్చారు. వచ్చిన అర్జీదారుల నుండి ఐదు అర్జీలు వచ్చినట్లు ఎంపిడివో తెలిపారు. ఇందులో మూడు అర్జీలు ఉపాధి హామీ జాబ్‌కార్డులు కోసం, రేణమాలలో సైడు కాలువ పూడిక తీతలు, మరో అర్జీ పైపులైను ఏర్పాటు చేయాలని వచ్చినట్లు ఎంపిడివో తెలిపారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ఈ స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అధికారులు ఆన్‌లైన్ చేస్తారన్నారు. తద్వారా ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు శాఖల అధికారులు, పిఆర్ ఎఇ శ్రీనివాసులు, ఎంఇవో కె.రవికుమార్, వైద్యాధికారి నజురుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

## స్పందన అర్జీదారులకు మజ్జిగ, భోజనం పంపిణీ ప్రశంసనీయం



**కావలి, జూన్ 5 ప్రభాతవార్త:** కావలి ఆర్డీవో కార్యాలయానికి ప్రతి సోమవారం వస్తున్న స్పందన అర్జీదారులకు కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మజ్జిగ, భోజనం, వాటర్‌బా టిల్స్ అందజేయడం ఎంతైనా అభినంద`నీయమని ఎమ్మెల్సీ, రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. రెడ్‌క్రాస్ జీవిత సభ్యురాలు, ప్రముఖ మహిళా రక్తదాత గొట్టిపాటి నిర్మల సహకారంతో ఈ రోజు స్పందన అర్జీదారులకు మజ్జిగ, భోజన పొట్లాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణకు దాతలు ముందుకు వచ్చి సహకరించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, యువనాయకుడు కలికి శ్రీపవన్‌కుమార్‌రెడ్డి, రక్తకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



**కావలి, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జనవిజ్ఞాన వేదిక (జెవివి) కావలి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం కావలి జెండా వీధి ఉత్తరంపేట సున్ని మసీదు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. మన పరిసరాలలో విరివిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకునే బాధ్యత తీసుకోవాలన్నారు. అడవులు, మన భూమికి ఊపిరితిత్తులాంటివన్నారు. అవి గాలిని శుద్ధి చేస్తాయన్నారు. తద్వారా మనకు తాజా శక్తిని ఇస్తాయన్నారు. నీటిని, గాలిని, భూమిని కలుషితం కాకుండా పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి ఉపాధ్యక్షులు జానకిరాం, కందికట్టు నారాయణ, కోశాధికారి సుబ్బరాయశర్మ, జాయింట్ కార్యదర్శి ఖాదర్‌బాషా, జాన్, సుధాకర్, మాలకొండారెడ్డి, సున్ని మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ అన్సర్, సెక్రటరీ గయాజ్, వార్డు ఇన్‌చార్జ్ మండల కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్‌కై గమళ్ళపాళెం వాసుల పాదయాత్ర




**జలదంకి, జూన్5, ప్రభాతవార్త:** జలదంకి పంచాయతీ పరిధిలోని గమళ్ళపాళెం వాసులు తమ గ్రామానికి రోడ్‌వేసి ఇక్కట్లను తీర్చాలంటు కావలికి సోమవారం పాదయాత్ర చేపట్టారు ఉదయం గ్రామంనుంచి ప్రారంభమైన యాత్ర, జలదంకి, జమ్మలపాళెం మీదుగ కావలికి చేరుకుంది, చిన్నాపెద్దా తేడాలేకుండ మహిళలు, విద్యార్దులు, యువత, ప్లకార్డులు చేబూని నినాదాలు చేసుకుంటు సాగిన నడకకు దారిపొడవునా పలుగ్రామాల ప్రజలు సంఘీభావం తెలియజేశారు. ఈసందర్భంగ నాయకులు వద్దే శ్రీనాద్‌రెడ్డి మాట్లాడుతు రెక్కాడితేకాని డొక్కాడని గమళ్ళపాళెం వాసులపై ఎందుకీ వివక్ష, ఎన్నాళ్ళని నిరీక్షణ చేయాలని ప్రశ్నించారు కనీస మౌలిక వసతులులేక కునారిల్లుతున్న వారి భాదలు ఎవరిక పట్టకపోవడం దారుణమన్నారు. వర్షాకాలంలో గ్రావెల్ రోడ్ గుంతలుపడి వాటిలో నీరునిలువుండి అడుగువేస్తే అడుసు అన్నట్లుగ తయారై వుంటుందని అన్నారు. అత్యవసర వేళలలో పరిస్తితి వర్ణనాతీతంగ వుంటుందని పాలకులు, అదికారులు దీర్ఘకాలికంగ దీనిని గుర్తించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యుత్, నీరు, తదితర సమస్యలు ఏర్పడి సందర్భంలో నిరీక్షించి అనంతరం వారే చందాలువేసుకొని పరిష్కరించుకోవడం అలవాటుగ మారిందని విచారం వ్యక్తంచేశాడు. సమస్యలపై ఎన్నో మార్లు వారు రోడెక్కి గొంతెత్తి ఆక్రోషించినా వారిగోడు పట్టించుకున్న నాదుడే లేకపోవడం ఇక్కడ గమనార్హమన్నారు. ఈదశలో గత ఆరేళ్ళనుంచి గ్రామానికి రోడ్‌వేయించి పుణ్యంకట్టుకోమని వేడుకుంటున్నా వారి మొరను గాలికొదిలేస్తున్నారని అన్నారు. రోడ్‌కు టెండర్ పూర్తయి ఏళ్ళుగడుస్తున్నా నేటికి నిర్మాణం చేపట్టకపోవడం ఏమనుకోవాలని శ్రీనాద్‌రెడ్డి ప్రశ్నించారు. స్మశానస్థలం కేటాయించాలని మండల అదికారులకు విన్నవించినా ఎందుకని తగు చర్యలు తీసుకోలేదని అన్నారు. అందుకే కావలికి వెళ్ళి ఆర్.డి.ఒను కలుస్తా మాబాధలు ఆయనతోనే నేరుగా చెప్పుకుంటామని ఎర్రటి ఎండలో వారు కావలికి బయలుదేరి వెళ్ళారు. ఈయాత్రలో వార్డు సభ్యుడు జంపాని శ్రీనివాసులు, మాతిన కొండల్‌రావు, వెంకట్రావు, అన్నం మనోహర్, వేణు, ముడి కిషోర్‌రెడ్డి, కమతం బాలకోటయ్య యాదవ్, కుట్టుబోయిన ప్రవీణ్‌కుమార్ యాదవ్, శనివరపు ప్రవీణ్‌కుమార్, వంటేరు రాకేష్ లక్ష్మణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం వరకు ధరఖాస్తుల స్వీకరణ

**నెల్లూరు, జూన్5 ప్రభాతవార్త-విద్య:** సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో కాళీగా ఉన్న బోధనా సిబ్బందిని క్రాంటాక్టు పద్దతిలో చేరగోరు అభ్యర్థులనుండి ధరఖాస్తులను నేటి సాయంత్రం వరకు స్వీకరించనున్నామని కెబిజివి కార్యదర్శి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 27484మంది వివిధ పోస్టుల కోసం ఫీజు చెల్లించటం జరిగిందని, కానీ 23030 మంది మాత్రమే ధరఖాస్తు చేసుకోవటం జరిగిందన్నారు. మిగిలిన 4454మంది అభ్యర్దులువారి ధరఖాస్తులు సమర్పించలేదని వారి అభ్యర్ధనలను పరిగణలోకి తీసుకుని నేటి సాయ ంత్రం వరకు ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జగనన్న ఇళ్లు పేరుతో అక్కచెరువుపాడులో అక్రమంగా మట్టి త్రవ్వకాలు



**నెల్లూరు, జూన్5 ప్రభాతవార్త-విద్య:** నగరంలోని స్థానిక అక్కచెరువుపాడు చెరువులో హౌస్‌ఫర్ ఆల్(జగనన్న ఇళ్లు) పేరుతో అక్రమంగా మట్టిని భారీ యంత్రాలను వినియోగించి దోచుకుంటున్నారని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన అక్కచెరువుపాడు ప్రాంతంలో పర్యటించి మట్టి త్రవ్వకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో మట్టి త్రవ్వకాలు జరుగుతున్నాయన్నారు. జగనన్న ఇళ్లకు మట్టిని తరలిస్తున్నామన్న పేరుతో అనధికారికంగా మట్టిని ఎద్దేచ్ఛగా తవ్వి సొమ్ముచేకుంటున్నారని ఆరోపించారు. తవ్విన మట్టిని చూస్తుంటే 30శాతం మేర మాత్రమే హౌస్‌ఫర్ ఆల్ లబ్దిదారులకు చేరుతుందని, మిగిలిన 70శాతం మట్టి ఎక్కడికి వెళ్లతుందో అర్ధం కావటం లేదన్నారు. గత రెండురోజులుగా ఈ ప్రాతంలో 10 జేసీబీలు, 100కుపైగా ట్రాక్టర్లు , భారీ బుల్డోజర్‌తో మట్టి తవ్వకాలుచేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవటం దారుణమనా న్నరు. ఈ ఘనటను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని వారు ఆ ప్రాంతంలో మూడు అడుగుల మేర మట్టి తవ్వకాలు చేసుకోవచ్చన్న అనుమతులు ఉన్నాయన్నారు. కానీ వాస్తవిక పరిస్థితి వేరే విధంగా ఉందని సుమారు 20 అడుగుల మేర మట్టిని ఇప్పటికే తవ్వి అక్రమంగా రవాణా చేశారన్నారు. భారీ స్థాయిలో మట్టిని తవ్వటంతో గుంటలు ఏర్పడ్డాయని, వర్షాకాలం ఈ గుంటల్లో నీరు చేరితే ప్రమాదాలుసంభవించే అవకాశాలు ఉన్నాయని వాటిని వెంటనే అరికట్టాలన్నారు. అలాగే ఈ ప్రాంతంనుండి కొండ్లపూడి మీదుగా మట్టి అక్రమంగా రవాణా జరుగుతుండటంతో ఈ ప్రాంతంలో రోడ్డు బాగా దెబ్బతిన్నాయని గ్రామస్తులు తమకు తెలియజేయటం జరిగిందన్నారు. వెంటనే జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి సంఘటనా స్థలాన్ని పరిశీలించాలని, నిజా నిజాలను నిగ్గుతేల్చి నిందితులను శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, రాజా, కందర్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై విమర్శలు సరికాదు



**ఆత్మకూరు, జూన్5ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో సోమవారం పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జెసిఎస్‌కన్వీనర్ డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్యల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న వైసిపి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి వైఎస్‌జగనన్నను విమర్శించడం ఆకాశంవైపు చూసి ఉమ్మేయడమేనన్నారు. వాలంటీర్, సచివాలయవ్యవస్థలతో పలు రాష్ట్రాల మన్ననలు పొందడంతోపాటు ఆయా రాష్ట్రాల్లో ఈ విధానాలను అమలు చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో వాలంటీర్లను విమర్శించడం సబబు కాదన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ మాట్లాడుతూ ఎస్టీ మహిళ అయిన తాను జగనన్న ప్రభుత్వంలో వాలంటీరుగా పనిచేస్తుండగా దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ఆశీస్సులతో తనకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవిని కట్టబెట్టారని ఇది తాను జీవితంలో మరువలేనని కేవలం సిఎం జగన్మోహన్‌రెడ్డి అందరికి సమాన అవకాశాలు ఇస్తామని చెప్పన మాట మేరకు తనకు ఈ అవకాశం దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, సొసైటీ ఛైర్మెన్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు ఐ.వి.రమణారెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించిన పద్మావతి శ్రీదేవి



**కావలి, జూన్ 5 ప్రభాతవార్త :** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని బిజెపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి తెలిపారు. ప్రధాని తొమ్మిదేళ్ళ పాలనలో భాగంగా సోమవారం కావలి పట్టణ పాతవూరులోని 7,4,9 వార్డుల్లోని అంగన్‌వాడీ సెంటర్లలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి శ్రీదేవి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ పథకాల ఫలాలు అందుతున్నాయా లేదా అన్న వివరాలను అంగన్‌వాడీ సెంటర్లలోని కార్యకర్తల, పిల్లల కుటుంబాల వారిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలంతా గుడ్డు, పాలు, బాలామృతం తీసుకుంటున్నామని చెప్పారన్నారు. సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమంపై ఆమె అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి తొమ్మిదేళ్ల విజయోత్సవాలను చాటిచెప్పారు. ప్రధాని పథకాల పట్ల ప్రశంసలు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి పట్టణ మాజీ ఉపాధ్యక్షురాలు పద్మిని, మాజీ ప్రధాన కార్యదర్శి శారద, మాజీ కార్యదర్శి లక్ష్మి, రమణమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, సత్తాజ్, ఎజాద్, చంద్రశేఖర్, రాజశేఖర్, లతా మున్నీసా, రమణమ్మ, ఆదిలక్ష్మి, మానస, శ్రీజ, షబానా, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రెండ్ సెట్టర్ జగనన్న - ఎమ్మెల్యే



**మర్రిపాడు, జూన్5ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా ప్రజలందరిక సమస్యలు తెలుసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని , రాష్ట్రాన్ని పారిశ్రామికంగా , ప్రజలను ఆర్థికంగా మరింత ప్రోత్సాహం అందించేలా ట్రెండ్ సెట్ చేస్తున్నారనిమన జగనన్న ట్రెండ్ సెట్టర్ అని ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో ఆయన నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి జరగలేదని విమర్శలు చేస్తున్నవారు అభివృద్ధి ఏవిధంగా జరుగుతుందో తాము వివరిస్తామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని, పాలన బాగాలేదంటూ విమర్శలు చేస్తున్నారని ఒకరోజు నియోజకవర్గాన్ని సందర్శించి అభివృద్ధిజరగలేదని చెప్పడం మంచిది కాదన్నారు. విమర్శ చేసిన వారు అభివృద్ధి లెక్కలు తెలుసుకొని మాట్లాడాలని , తమ హయాంలో అభివృద్ధి జరిగిందని చెప్పుకునేవారు ఏ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగిందో ఏ అంశమైనా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో మన రాష్ట్ర అభివృద్ధిని చూసి దేశ ప్రధాని సైతం మెచ్చుకుంటున్నారని స్థానికంగా ఉండేవారు విమర్శలు చేయడం తగదన్నారు. సంక్షేమం, అభివృద్ధి , ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని రకాలుగా ముఖ్యమంత్రి పాలన సాగుతుందన్నారు.

## రైతు బరోసాకోసం టెన్సన్,టెన్సన్

**మనుబోలు, జూన్5, ప్రభాతవార్తః** రైతు బరోసా అందని రైతులలో టెన్సన్ మొదలైంది. కర్నూలు జిల్లా ప్రత్తికొండలో స్వయంగ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్‌నొక్కి రైతుల ఖాతాల్లో రైతుబరోస నగదు జమచేసిన విషయం తెలిసిందే ఐదు రోజులవుతున్న రైతుల అంకౌట్లలో నగదు జమకాలేదు. సోమవారం కొందరి రైతుల ఖాతాల్లో బరోస డబ్బులు పడ్డాయి. స్తానిక దళితవాడలో అధికారపార్టీకి చెందిన రైతులకు మాత్రం డబ్బులు విడుదలయ్యాయని కొందరు రైతులు అందోళన వ్యక్తంచేశారు. కొందరు ముఖ్యమంత్రి కార్యాలయం 1902కు ఫోన్‌చేసి రైతుబరోస పడలేదని ఫిర్యాదుచేయడం ఇక్కడ గమనార్హం

## రోగులకు సేవలందించిన ఉచితవైద్య శిభిరం



**మనుబోలు, జూన్5, ప్రభాతవార్తః** శ్రీసేవానాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో నారాయణ ఆసుపత్రి డాక్టర్లు సోమవారం స్తానిక కోదండరామపురం బి.సి బాలుర వసతిగృ హంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు . ఈ సేవానాదం ట్రస్ట్ వ్యవస్తాపకులు మాచిరెడ్డి శ్రీ నాద్‌రెడ్డి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహి ంచారు. ఈ సందర్భంగ షుమారు 300మంది వైద్యసేవలు పొందారు. రోగులకు మందులతోపాటు ట్రస్ట్‌వారు అరటిపండ్లు కూగా అందజేశారు. ఈశిభిరంలో పాల్గొన్న రోగులకు ఆపరేషన్‌అవసరమైన వారిని గుర్తించి ఉచితంగ సర్జరి చేయిస్తామని చెప్పారు. ట్రస్ట్ సభ్యుడు మహీదర్‌రెడ్డి, ప్రేమ్ కుమార్, లాజరస్, శ్రీను, గిరి, రోగులకు సేవలందించారు.

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**బుచ్చి జూన్ 5 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం సిద్దార్ధా జూనియర్ కళాశాలలో జిల్లా ప్రవేటు స్కూల్ ్స అసోసియేషన్ ప్రెసిడెంట్ నేలనూతల శ్రీదర్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా శ్రీదర్ మాట్లాడుతు విద్యార్ధులలో కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుటకు ఈ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి కంప్యూటర్ ల్యాబ్ ఎంతో ఉపయో గపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిఫల్ ఎస్ విద్యాసాగర్, అధ్యాపకులు పాల్గోన్నారు.

## ఆర్‌జెడిచే జగనన్న విద్యాకానుకలు తనిఖీ



**బిట్రగుంట, జూన్ 5 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని ఆర్‌సియం స్కూలులో ఏర్పాటు చేసిన జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్‌ను సోమవారం గుంటూరు పాఠశాలల ప్రాంతీయ విద్యాసంచాలకులు సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలకు సరిపడా విద్యా కానుకలు సరఫరా కాబడ్డాయా లేదా, వాటి నాణ్యత తీరుతెన్నుల్ని ఆయన పరిశీలించారు. పాఠశాలల ప్రారంభంలోగా ఆయా పాఠశాలలకు స్టాక్ పాయింట్ నుండి తరలించాల్సిందిగా మండల విద్యాశాఖాధికారి జయంతి బాబును ఆదేశించారు.

## ఆర్‌ఎస్‌ఆర్ విద్యార్థులచే ట్రీ ప్లాంటేషన్




**బిట్రగుంట, జూన్ 5 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులచే సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్, రొట్రాక్ట్ విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. పర్యావరణాన్ని రక్షించి ఓజోన్ పొరని కాపాడవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్గించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎవో ఆర్.వి.రమణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలు ఎ.కిరణ్‌కుమార్, వై.కిరణ్‌కుమార్, వివిధ విభాగాలధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**వరికుంటపాడు, జూన్5, ప్రభాతవార్త:** సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న తమ సమస్యలను అదికారులదృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కారానికి కృషిచేస్తామని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు, తహసిల్దార్ అబ్దుల్ హమీద్‌లు అన్నారు. సోమవారం రాష్ట్రప్రభుత్వం నూతనంగ చేపట్టిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో వరికుంటపాడు గ్రీన్‌అంబాసిడర్లు తమ జీతాలుచెల్లించాలంటు అర్జీ సమర్పించారు. అలాగే రెవెన్యూకు సంబందించి అర్జీ ఒకటి అందినట్లు అదికారులు తెలియజేశారు. నీర్ణీతసమయంలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామని అదికారులు హామీయిచ్చారు. ఇ.ఒ.ఆర్.డి సురేష్‌బాబు, ఎ.పి.ఎం వైనారూత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రాణవాయువును అందించేది మొక్కలే

**వరికుంటపాడు, జూన్5, ప్రభాతవార్త:** మనిషికి అత్యంత అవసరమైన ప్రాణవాయువును అందించేది మొక్కలేనని యువజన నాయకుడు తాతపూడి తేజానిహాన్ అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగ వరికుంటపాడులో స్తానిక యువతీ, యువకులతో కలసి తేజానిహాన్ మొక్కలు నాటి పర్యా వరణాన్ని కాపాడదామని తమవంతు భాద్యతగ పదిమొక్కలైనా నాటతామని ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు దగ్గించడంలోవర్షాలు పడాలన్నా మొక్కలపైన ఆదారపడి వున్నామని రేపటి తరాలకోసం ప్రతివక్క పౌరుడు మొక్కను నాటి పెంచే భాద్యతను చేపట్టాలని అన్నా రు. అలాగే విద్యార్దిని విద్యార్దులను మొక్కలు నాటేందుకు భాగస్వాములు చేస్తామని అన్నా రు. స్తానిక యువకులు హరీష్, ఆకాష్, ప్రసాద్, చరణ్, బాను, విద్యార్దినులు ప్రియాంక, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రోగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు అందరు ఉద్యోగులు కొంతమొత్తం నిధులు సేకరించి టీబీ రోగులకు నిత్యావసర వస్తువులను ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రవిబాబు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనలతో ఇటువంటి మంచి కార్యక్రమానికి ఉద్యోగస్తులు కలిసి కట్టుగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నరసమ్మ, పీహెచ్ఎన్ కృష్ణమ్మ, ఎంపీహెచ్‌ఈవో జి. కృష్ణమూర్తి, సూపర్‌వైజర్లు దిలీప్, సత్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ప్రజానీకం ఏమైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్విరనియోగం చేసుకోవాలని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం వారు వివిధ సమస్యలపై ప్రజల నుంచి 5 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిశితంగా పరిష్కరించి వాటికి తగు పరిష్కారం చూపేలా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, ఐసీడీఎస్, మత్స్యశాఖ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## చిన్నార్లు కుటుంబాలను సోమిరెడ్డి రాజగోపాల్‌డ్డి పరామర్శ



**వెంకటాచలం జూన్ 5 ప్రభాతవార్త** కనుపూరు కాలువలో ప్రమాదశాత్తుతో పడి ఇద్దరు చిన్నార్లు కటివేడి లతీషా, శేషం అక్షిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తనయుడు సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. సాయంత్ర చింతలపాళెం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శి పోమిరెడ్డి పౌండేషన్ ద్వారా 10 వేలు చోప్పన చెక్కులను బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రములో మండల టిడిపి అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ రావూరు రాదాకృష్టనాయడు, మావీళ్ళ పల్లి శ్రీనివాసులు నాయడు లఘసాని వెంకయ్య, పెంచలయ్య బుర్రా శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## ఆర్‌సియం స్కూలు ఎత్తివేతపై ధర్నా



**బిట్రగుంట, జూన్ 5 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని దళిత, క్రిస్టియన్ పాఠశాలని నిర్వహిస్తున్న ఆర్‌సియం యాజమాన్యపు పరిధిలోని హైస్కూలును ఈ విద్యా సంవత్సరం నుండి మూసివేయడంపై నిరసనగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 110 సంవత్సరాల చరిత్ర కల్గిన ఆర్‌సియం హైస్కూలు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు దళిత, గిరిజన, ఇతర వెనుకబడిన వర్గాల వారికి ఉచితంగా విద్యనందిస్తూ ఎంతో ఉపయోగకరంగా వుందన్నారు. సుమారు 500 మంది విద్యార్థులు కల్గిన ఈ పాఠశాలను ఈ విద్యాసంవత్సరం నుండి ఎత్తివేసేందుకు చర్యలు తీసుకోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. సుమారు 13 ఎకరాల విస్తీర్ణంలో లక్షల రూపాయలు విలువ చేసే అన్ని వసతులతో కూడుకున్న ఈ పాఠశాలని మూసివేసి ఈ స్థలాలపై రాజకీయ నాయకులు హస్తగతం చేసుకునేందుకు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. దీన్ని పునరుద్ధరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని జగనన్నకు చెబుదాం అన్న కార్యక్రమంలో అందజేశారు.

## దాహార్తుల దప్పిక తీరుస్తున్న మజ్జిగ చలివేంద్రం



**బిట్రగుంట, జూన్ 5 ప్రభాతవార్త** బోగోలు బజారు సెంటర్‌లో ఈ ఏడాది మార్చి నుంచి స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ షిర్డీ సాయిబాబా సేవకుల సహకారంతో దాతల దాతృత్వంతో నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రానికి అనూహ్యస్పందన లభిస్తుంది. వేసవి తీవ్రత ఎక్కువుగా వున్న నేపథ్యంలో సుమారు 500 మందికి పైగా ఈ మజ్జిగను సేవించి వారి దప్పికను తీర్చుకుంటున్నారు. ఎంతో ఉన్నత ఆశయంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి పలువురి నుండి ప్రశంసలు అందుతున్నాయి.

## జగనన్నకు చెబుదాం తొలిరోజుకు స్పందన



**బిట్రగుంట, జూన్ 5 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రారంభమైన జగనన్నకు చెబుదాం తొలిరోజు కార్యక్రమానికి తహశీల్దార్ పసుపులేటి హేమంతకుమార్, ఇవోపిఆర్‌డి శ్రీదేవి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి పలు సమస్యలపై అదికారులు వినతి పత్రాలు స్వీకరించారు.

## తల్లినికోల్పోయిన చిన్నారులకు నగదు పంపిణీ



మర్రిపాడు, జూన్5ప్రభాతవార్త: మండలంలోని పెద్దమాచనూరుకు చెందిన రమాదేవి ఇటీవల పిడుగుపాటుకు గురై మృతిచెందింది. ఆసమయంలో ఎమ్మెల్యే గ్రామానికి వెళ్ళి రమాదేవి కుటుంబ సభ్యులను పరామర్శించి చిన్నారులకు కొంత ఆర్థికసాయం అందస్తానని హామీ ఇచ్చారు. ఆ విషయమై సోమవారం తమ క్యాంప్ కార్యా లయంలో ఆగ్రామ వైసిపి నాయకులు నర్శింహారెడ్డి, ఓబులురెడ్డిల సమక్షంలో పిల్లల పేర్ల మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ కింద నగదును జమ చేయాలంటూ 45వేల రూపాయల చెక్‌ను అందజేశారు .

## ఘనంగా ఎఐసిసి వైస్ చైర్మన్ దేవరకొండ సుధీర్‌బాబు జన్మదిన వేడుకలు




**కావలి రూరల్, జూన్ 5 ప్రభాతవార్త** ఎఐసిసి వైస్ చైర్మన్, పీటర్‌పాల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు. రాష్ట్ర గిరిజన సంఘాల జెఎసి చైర్మన్ దేవరకొండ సుధీర్‌బాబు జన్మదిన వేడుకలు కావలి వెంగళ రావునగర్‌లోని పీటర్‌పాల్ మినిస్ట్రీస్ ప్రాంగణం నందు సోమవారం ఈ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, పలువురు సంఘ కాపరులు, సంఘస్తులు, అభిమానులు, స్నేహితుల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధులుగా ఎఐసిసి నేషనల్ ప్రెసిడెంట్ గెర హనాక్, పోస్టల్ స్టాఫ్ గ్రహిత, గిరిజన సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి, కలికి రాజేందర్‌లు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవరకొండ సుధీర్‌బాబు మాట్లాడుతూ పేద ప్రజల సామాజిక సేవ పట్ల నిరంతరం తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. నా కుటుంబానికి జీసస్ ఆశీస్సులు వున్నాయని దీంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పేదలు ఎదుర్కొనే కష్టాలను గుర్తించి తనవంతు సాయంగా ప్రతి ఏడాది నా జన్మదిన వేడుకల్లో అన్నదానం, వస్త్రదానం, రక్తదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ సేవలు ప్రతి సంవత్సరం కొనసాగిస్తామన్నారు. పీటర్‌పాల్ మినిస్ట్రీస్‌ను ముందుకు తీసుకెళ్తామన్నారు. రక్తదాన శిబిరం నిర్వహించి వంద మంది రక్తదానం చేయడం జరిగింది. వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు. వెయ్యి మంది పాస్టర్లకు వస్త్రదానం చేయడం సంతోషంగా వుందని పేదల మధ్య జన్మదినోత్సవం జరుపుకోవడం ఆనందంగా వుందని తెలిపారు. అనంతరం ఈ వేడుకలకు విచ్చేసిన దైవసేవకులను ఘనంగా సత్కరించారు. దేవరకొండ సుధీర్‌బాబును పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సముద్రాల దావీదు, పాడేటి థామస్, ఈదూరి జయపాల్, రెవ.విజయ్‌కుమార్, సంఘ కాపరి పాస్టర్ జోసెఫ్, రేణిగుంట డేవిడ్, పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, పాస్టర్లు, సంఘస్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నా స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని పోతిరెడ్డిపాలెం ప్రాంతంలో ఉన్న పెన్నానది పరివాహక ప్రాంతంలో సోమవారం పెన్నా స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మునగ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను అసోసియేషన్ నేతలు శాలువా, పూలమాలతో సత్కరించి సన్మానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, హైటెక్ ఫార్మా అధినేత వెంకటరమణారెడ్డి, ఎంవీఆర్ గోదాము అధినేత ఎం. వెంకటేశ్వరరావు, సంఘమిత్ర కరస్పాండెంట్ రవీంద్రరెడ్డి, గాదిరాజు భాస్కర్, మూలం రమేష్, రంగయ్య, రాజు, తదితరులు ఉన్నారు.

## హరికృష్ణ తల్లికి నివాళులర్పించిన మాలేపాటి



**కావలి రూరల్, జూన్ 5 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం హరికృష్ణ తల్లి గుర్రం అంకమ్మ సోమవారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వారి నివాసానికి వెళ్లి అంకమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గుర్రం హరికృష్ణను పరామర్శించి తల్లి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అండగా వుంటామని ధైర్యంగా వుండాలని మాలేపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు గుర్రం సునీల్, మాజీ సర్పంచ్ చాగంటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు పేపాల భాస్కర్, గుర్రం అంకపనాయుడు, గుర్రం మస్తానయ్య, చెంచునాయుడు, గుర్రం మాల్యాద్రి, గుర్రం సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెట్లను నాటండి పర్యావరణాన్ని కాపాడండి



**నెల్లూరు జూన్ 5, ప్రభాతవార్త–వైద్యం** ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావ రణాన్ని కాపాడాలని ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ జి.వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలోని సంతపేటలో ఉన్న ఆ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు, సంచులు కాలుష్య కారకాలను వాటి వాడకాన్ని తగ్గించాలని కోరారు. పర్యావరణాన్ని కాపాడాలంటే మొక్కలు పెంచడం ఒక్కటే మార్గమన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ప్రపంచ పర్యావరణ పరిరక్షణే ధ్యేయమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు, డెమో శ్రీనివాసరావు, డి.రామగోపాల్, ఎఓ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సచివాయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందో ఆ లక్ష్యం నెరవేరాలంటే అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించేలా గ్రామ సచివాలయ ఉద్యోగులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నెల్లూరు ఆర్డీవో మాలోల అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం , గంగవరం గ్రామ సచివాలయాలను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ప్రభుత్వం నిర్దేశించిన వేళలను తప్పక పాటించడమే కాకుండా విధి నిర్వహణలో అంకితభావం ఉండాలన్నారు. ముఖ్యంగా స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై నిర్లక్ష్యం చూపకుండా వాటిని సకాలంలో పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు మల్లికార్జున, జయరాజ్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కరుణకుమారి, తదితరులు ఉన్నారు.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంపై సంబంధిత గ్రామాల్లోని వీఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించాలని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వీఆర్వోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకుండా సకాలంలో వాటిని పరిష్కరించేలా చూడాలన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## శ్రీవెంకటేశ్వర కాలేజీలో " ప్రపంచ పర్యావరణ దినోత్సవం" కార్యక్రమం



**కొడవలూరు జూన్ 5 ప్రభాతవార్త:** కొడవ లూరు మండలం, నార్త్‌రాజు పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజ నీరింగ్ కళాశాల నందు సోమవారం కమ్యూనిటి డెవలప్‌మెంట్ సెల్ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాలేజీ ఆవరణంలో మొక్కలు నాటడం, ప్లాస్టిక్ కలర్ల వలన మరియు ఇతర వ్యర్థాల వలన కలిగే కాలుష్యంపై బిసిడిఇ సోల్జర్స్‌తో ప్రతిజ్ఞ చేయించి అవగాహనా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు అని ఒక ప్రకటనలో కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి. కుమార్ బాబు తెలిపారు. కలేజీ డైరెక్టర్స్, విభాగాధిపతులు, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ , ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

